## కామెడీ కథ

''మన గుండె నిముషానికి అరవై డెబ్భై సార్లు కొట్టుకుం టుంది కదా! అదే కేనరిబర్డ్ అనే పాటలు పాడే ఓ చిన్ని పక్షి గుండె నిముషానికి వెయ్యిసార్లు కొట్టుకుంటుందిట!'' అంది శ్రుతి.

''అలాగా!'' అన్నాడు తేజ.

''అయితే...'' అంటూ ఓ క్షణం ఆగాడు.

చెంపకు చేయి చేర్చి ఆమె నుంచున్న భంగిమో, ఆమె వంటి రంగుకి అద్భుతంగా నప్పే ఆ చీరని కట్టుకున్న విధానమో, గుండె చప్పుడు వినిపిస్తుందా అన్నంత దగ్గరగా నుంచున్న తీరో... ఏదో తెలియదుగాని బహుశా ఆ మూడు కలిసి అతని గుండె లయ, శ్రుతి తప్పేటట్లు చేశాయి. సర్దుకుని ఆఫీసులోకి ఇంకా ఎవరూ రాకపోవటాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకుని గుసగుసగా అన్నాడు, ''నీకో సంగతి తెలుసా? అప్పుడప్పుడు నిన్ను చూస్తుంటే నా గుండె కూడా అంతకు తీసిపోని వేగంతో కొట్టుకుంటుంది''

అతని వ్యాఖ్యకి శ్రుతి విసుగ్గా కదిలింది. అందువల్ల స్థానభ్రంశం అవబోతున్న పైటని సర్దుకుంటూ అటూ ఇటూ చూసింది. ఎవరూ లేకపోవటంతో కొంత శాంతించిన ఆమె గొంతులో కాసింత చిరాకు ధ్వనించింది. అదే నాకు నచ్చనిది. ఆఫీసులో ఇటువంటివి నాకు నచ్చవు''.

ఆమె కోపాన్ని తగ్గించటానికి మాట మార్చటమే మార్గమని అనుకున్నాడు తేజ- ''అంత చిరాకు ఎందుకమ్మా? నీకు తెలుసా? కొన్ని రకాల చేపలకి ఉన్నట్లు నీకు రెండొందల డెబ్భై డిగ్రీల దృష్టికోణం వుంటే ఇప్పుడే ఈ హాలులోకి అడుగు పెట్టిన పద్మని నువ్వు అలా నడుం మీద చేతులుంచుకుని నన్ను దబాయిస్తున్నట్లు నుంచుని వుండటాన్ని చిత్రంగా చూస్తూ నిలబడిపోయిందని నువ్వు గమనించేదానివి. కొంచెం నవ్వరాదా?''

మాట మార్చటం మంచి ఉద్దేశమే గాని దానికి అతను ఎన్నుకున్న టాపిక్ శ్రుతికి అస్సలు నచ్చలేదు. గొంతులోని చిరాకు మొహం మీదకు రాగా అప్రసన్నంగా అంది ''ఇక మా సెక్షన్‌కి వెడతాను. అయితే ఒక్క విషయం, నీకు చాలాసార్లు చెప్పాను, మళ్లీ చెబుతాను. నువ్వు పద్మనితో మాట్లాడకు. తనే కల్పించుకుని నీతో మాట్లాడినా ముక్తసరిగా, ముభావంగా జవాబు ఇవ్వాలి తెలిసిందా?'' హెచ్చరిక అయిపోయాక విస విస వెళ్లిపోయింది పద్మని ఒక కన్నెత్తి చూడకుండా!

తేజ నిట్టూర్చాడు. ప్రకృతిలో నిట్టూర్పుగల ప్రాణి మానవుడేనా అన్న ఆలోచనలో పడిపోయాడు.

ఇద్దరి అభిరుచి ఒక్కటే అవటంతో మనసులు కలిశాయో లేకపోతే మనసులు కలిశాక ద్విగుణీకృతమయిన ఉత్సాహంతో ఇటువంటి పరిజ్ఞానం పెంచుకున్నారో ఎవరికీ సరిగా తెలియదు. కొద్దిరోజుల క్రితం వరకూ ఇద్దరూ ఒకే సెక్షన్‌లో పక్క-పక్క సీట్లలో వుండేవారు.

ఓ రోజున తేజకు బాస్ అర్జంటు పని అప్పజెప్పాడు. అతను ఆ పని సీరియస్‌గా చేస్తుండగా శ్రుతి వచ్చి, ''తేజా! ఉదయించే సూర్యుడికన్నా అస్తమించే సూర్యుడు ఎక్కువ ఎర్రగా ఎందుకు వుంటాడో తెలుసా?'' అని అడిగింది. తేజ పని మాని ఆలోచనలో పడ్డాడు.

అలోగా బాసే స్వయంగా వచ్చి ''ఏమిటంత గ్యా ఆలోచిస్తున్నావు?'' అడిగాడు.

''ఏం లేదుసార్! అస్తమించే సూర్యుడు ఉదయించే సూర్యుడికంటే ఎందుకు ఎర్రగా వుంటాడో అని ఆలోచిస్తున్నాడు! ఏం తేజా, సమాధానం తెలిసిందా?'' శ్రుతి ఇద్దరితో మాట్లాడుతూ అంది.

''తెలియలేదు''

''ఎందుకంటే సాయంకాలం వాతావరణంలో ఎక్కువ దుమ్ము వుంటుంది కాబట్టి కాంతి పరావర్తనం ఎక్కువ అవుతుంది!''

పనులు మాని ఇటువంటి కబుర్లు చెప్పుకుంటున్నారని వ్యంగ్యంగా బాస్ ''వెరీ గుడ్'' అన్నాడు.

తాను కూడా ఏమీ తీసిపోనట్లుగా తేజ అన్నాడు- ''ఎవరెస్ట్ పర్వతం ఎత్తు వంద సంవత్సరాలకి ఓ అడుగు చొప్పున పెరుగుతున్నది సార్!''

బాస్ బీపీ నాలుగు అంగుళాలు పెరిగింది. అది గమనించింది కాబోలు శ్రుతి ''జంతువులన్నింటిలోకి ఎక్కువ బ్లడ్‌ప్రెషర్ జిరాఫీకి వుంది'' అంది.

# అయ్యో తేజ!!

''చిత్రం ఏమిటంటే జిరాఫీ ఏ విధమయిన శబ్దం చేయలేదు!''

తేజ అన్నాడు ''ఆవు అంబా అంటుంది. గుర్రం సకిలిస్తుంది. కాని జిరాఫీ మూగది''

మితిమీరిన కోపంతో బాస్ కూడా మూగవాడు అయ్యాడు.

''మనం నమ్మలేంగాని జిరాఫీ ముందుకాళ్ళు, వెనుక కాళ్ళు ఒకే పొడవులో వుంటాయి!''

తను కూడా బాస్‌కి తన పరిజ్ఞానాన్ని చక్కగా ప్రదర్శించాలని తేజ ఉబలాటపడ్డాడు ''మనం ఊహించుకోలేంగాని, కొన్ని నిజాలు ఎంతో విచిత్రంగా వుంటాయి సార్! ఒక సగటు మనిషి, అంటే, నేను.. కాదు.. నేను పొడుగు.. లావు... శ్రుతి.. లాభం లేదు... మరీ సన్నగా వుంది. ఆ! మీరు సగటు మనిషి నిర్వచనానికి మీరు దగ్గరగా వుంటారు. ఒక సగటు మనిషి అంటే మీ చర్మాన్ని ఒలిచి ఈ గదిలో పరిస్తే అది దాదాపుగా ఇరవై చదరపు అడుగుల స్థలాన్ని ఆక్రమిస్తుంది!''

శ్రుతి అందుకుంది ''దాని బరువు దాదాపు మూడు కిలోలు వుంటుంది!''

వాళ్ళిద్దరికీ మతి భ్రమించిందని అనుమానం కలిగింది బాస్‌కి.

అతి కష్టం మీద కోపాన్ని నిగ్రహించుకుంటూ ''పిచ్చి ఎక్కిందా?'' అని మటుకు అనగలిగాడు.

ఆయన 'పిచ్చి' అనగానే తేజ అన్నాడు ''మన దేశంలో ప్రతి వెయ్యిమందిలో రెండున్నర మందికి పిచ్చి వుంటే దురదృష్టవశాత్తు ప్రతి రెండు వందల పాతిక మంది పిచ్చివారికి ఒక డాక్టరు వున్నాడు!''

తేజ టేబుల్ మీద వున్న పేపర్ వెయిట్... శ్రుతి చేతిలో వున్న అత్యల్ప గొప్ప విషయాలు అన్న పుస్తకం... ఈ రెండింటిలో దేనితో తం



మీద
బాదుకోవాలా అన్నట్లు వా ని మార్చి
మార్చి చూసాడు బాస్.
రెండు నిముషాల తరు త తేరుకుని
అన్నాడు ''అందుకనే ఆఫీ లో పనులు నత్తన
డక నడుస్తున్నాయి.''
నత్త అనగానే తేజ విజృ భించాడు ''ఓ
అమెరికన్ సైంటిస్టు నత్త గ టకి రెండు అడు
గులు నడుస్తుందని ప్రకటిం చాడు!'' అన్నాడు.
''నూట యాభై ఏళ్ళ తం ఇంగ్లీషు భాషలో
సైంటిస్టు అన్న పదం లేదు.'' శ్రుతి కూడా ఉత్సా
హంగా చెప్పింది.
వచ్చిన పనిని మరిచి కో పాన్ని దిగమింగలేక
''హు!'' అన్నాడు బాస్. శ్రు తి చేతిలోని పుస్తకాన్ని
తీసుకుని వెళ్లిపోయాడు.
పావుగంట తర్వాత శ్రు కి ఆయన నుండి
కబురు వచ్చింది. ఆమె గది లోకి రాగానే బాస్ పుస్త
కాన్ని మూసి అన్నాడు ''నీ విషయం తెలుసా?
వర్డ్స్‌వర్త్ ఆస్థానకవిగా వున్న ఏడేళ్ళ కాలంలో ఒక్క
లైను కూడా కవిత్వం రాయ లేదు!''
''హవ్ ఇంట్రెస్టింగ్ సా నాకు తెలియదు!''
అంది శ్రుతి వినయంగా.
''అందుకనే నిన్ను ఇం సెక్షన్‌కి ట్రాన్స్
ఫర్ చేస్తున్నాను'' అని మళ్లీ పుస్తకంలో మునిగి
పోయాడు.

ఆ విధంగా శ్రుతి తేజలు దూరమయ్యారు.
కే ఆఫీసులో పని
స్తున్నా లంచ్‌టైం
మ్‌లోగాని,
ఆఫీస్ టైం

నప్పుడు
ని మాత్రమే
లవగలుగుతు
రు. శ్రుతి
నంలో తేజ సెక్షన్‌కి పద్మిని
చ్చింది.
పద్మిని ఇల్లు కూడా తేజ
ంటికి దగ్గర. ఎంతయినా తన కొలీగ్ అని
ండు మూడు సార్లు స్కూటర్ మీద లిఫ్ట్
చ్చాడు తేజ. అది సుతరాము నచ్చలేదు శ్రుతికి.
సలే ఆమెకి అనుమానం ఎక్కువ. పైగా పద్మిని
కర్షణీయంగా ఉండటంతో ఆమె సంకోచించ
ండా తేజని అపార్థం చేసుకోసాగింది. అతను
ద్మినికి గుడ్‌మార్నింగ్ చెప్పినా శ్రుతికి కోపం

వచ్చేది.
అప్పటికే తేజ ఆమెకి అమెరికాలో ముప్పై
రెండు శాతం విడాకులు అనుమానం వల్లనే జరుగు
తున్నాయి అన్న విషయం
చెప్పి పెళ్లి కాకుండానే
ఇంతగా ఆంక్షలూ
అనుమానాలా అని
వాపోయాడు.

లంచ్
టైంలో క్యాంటీన్‌లో
తేజ శ్రుతిని చూడగానే
నవ్వుతూ ''పడుకు
లేచేటప్పుడు గుర్రాలు
ముందు కాళ్ళమీద
ఆవులు వెనుక కా
మీద లేస్తాయి.
తెలుసా?'' అన్నాడు

''నిజంగా?''
విషయం తెలిసేటప్పటికి
ఆమెలో ఆనందం
కాళ్ళమీద ఒకేసారి లేచింది
''నీకో పజిల్! ప్రపంచం
పొడుగయిన రోప్ అంటే
లాంగెస్ట్ రోప్ ఏమిటో
చెప్పుకో చూద్దాం!''
తేజ ఆలోచనలో
పడ్డాడు.
''జవాబు సా
కాలం సినిమాహాలు
దగ్గర చెబుతాను. అన్నట్లు గుర్తుందా సా
మన సినిమా ప్రోగ్రాం?''
''గుర్తుంది! నేను ముందుగా వెళ్లి టికెట్లు
వుంచుతాను. సరేనా?''
అతనితో మాట్లాడి శ్రుతి వెళ్లిపోతుంటే
ఆమెను పలకరించింది. ''ఏమిటి తేజతో
అంటున్నారు ఏ సినిమాకి వెడుతున్నారు
శ్రుతికి ఒళ్లుమండిపోయింది. తమ
ఇంత ఇంట్రెస్ట్ ఎందుకు ఈవిడగారికి

కె.వి.ఎల్.ఎన్.ప్రకాష్

అయినా ఇంట్రెస్ట్ తమమీదా ఁ పోతే తేజమీదా?

మైకె నవ్వుతూ- ''సినిమాకి కా ు వినాయకుడి గుడిలో హరికథకి వెడుతున్నాం'' అని విసురుగా వెళ్ళిపోయింది.

★★★

స్కూటర్ టైర్ పంక్చర్ అ టంతో అతను సినిమా హాలుకి అనుకున్న సమయం కంటే ఇరవై నిమిషాలు లేట్‌గా వెళ్ళాడు. బుకింగ్ కౌంటర్‌వద్ద క్యూ, శృతి అడిగిన ప్రశ్నకి జ బులాగా ఎంతో పొడుగ్గా వుంది. ఇప్పుడు వెళ్ళి వర నిలబడితే టికెట్లు దొరకనే దొరకవు. ఏం చెయ్యాలా అని అతను ఆలోచిస్తుంటే అతనికి ుందుగా పద్మిని, ఆ తర్వాత ఆమె పక్కగా నుం న్న పదేళ్ళ అమ్మాయి కనబడ్డారు.

''హలో! మీరు ఈ సినిమ కేనా? హాలు దగ్గర కనబడ్డాక ఇలాంటి ప్రశ్న అడిగ రని అనుకోకండి. మీరిద్దరూ ఏదో హరికథకి వెడ తున్నారని శృతి అంది.''

ఇబ్బందిగా నవ్వాడు తేజ. ' జస్ట్ జోక్ చేసి వుంటుంది''

''టికెట్లు దొరకలేదా?'' ప ద్మిని అడిగింది.

''లేదండి! నేను రావటం ఆలస్యం అయింది''

''కంగారు పడకండి. నా ద ర రెండు ఎక్స్‌ట్రా వున్నాయి. మా అన్నయ్య, వ వస్తారని ముందుగా తీసుకున్నాం''

టికెట్లు లభించినందుకు ఆ నందించాలో, అవి పద్మిని ద్వారా వచ్చినందుకు ఏ వుతుందా అని దిగులుపడాలో అర్థం కాలేదు తే జకి.

శృతి రావటానికి ఇంకా ఎం లేదన్నా పావు గంట సమయం వుంది. తనకు పాయం చేసిన పద్మినితో ముభావంగా వుండ అంత భావ్యం కాదని అతనికి తోచింది.

''మీ అన్నయ్య కూతురు ి చెప్పేవారు ఈ పాప గురించేనా?''

''అవునండీ! మేమిద్దరం ఈ సినిమా ఓసారి చూశాం. బాగుందని మళ్ళీ వచ్చాం!''

''అలాగా! రండి అలా లో పలికి వెళ్లి కూల్ డ్రింక్ తాగుదాం'' ఆహ్వానించా డు తేజ. పద్మిని గమనించకుండా రెండు నిముషాలలో ఆరుసార్లు గడియా రం చూసుకుని శృతి వచ్చేందుకు ఇంకా చాలా సమయం వుందని రూఢ చేసుకున్నాడు. యాభై రూపాయల నోటు క్యాంటీన్ వాడికి ఇచ్చి మూడు పెప్సీ తీసుకున్నాడు.

''థాంక్స్ అంకుల్!'' అంది పద్మిని మేనకోడలు.

''ఎందుకండీ ఇప్పుడివన్నీ!'' అంటూనే అందుకుంది పద్మిని పైకి నవ్వుతూ మాట్లాడుతూ వున్నా లోపల ఇలా పద్మినికి ఆతిథ్యం ఇవ్వటం తన కొంప ముంచదుకదా అని మథనపడసాగాడు. యధాలా పంగా ఎంట్రన్స్ గేటువైపు చూసాడు తేజ. భయప డిన కుందేలు పది అడుగుల ఎత్తుకి గెంతగలదట. తేజ గుండె దాదాపు ఆ ఫీట్ చేసింది. తేజ కోసం అటూ ఇటూ చూస్తూ లోపలికి వస్తున్న శృతిని చూడగానే... ఇక్కడేదో అర్జంటు పని వుంద న్నట్లు అనుకున్న సమయం కంటే పది నిముషాలు ముందుగా వచ్చిన శృతి మీద అతనికి పట్టరాని ఆగ్రహం కలిగింది. అదే సమయాన తాను చేయా ల్సిన పని కోపపడటం కాదని గుర్తించాడు.

పద్మిని వంక తిరిగి ''నేను మరిచిపోయా నం... ఏం మరిచిపోయాను? ఆ! స్కూటర్‌కి లాక్ వేయటం మరిచిపోయాను. అవును, ఇది బాగుంది. నేను స్కూటర్‌కి లాక్ వేయటం మరిచి పోయానన్నమాట. ఇప్పుడే వస్తాను. ఇప్పుడే అంటే పావుగంట తర్వాత'' అని పద్మి నితో అన్నాడు.

పద్మిని చిత్రంగా అతని వంక చూసింది.

అది పట్టించుకునే స్థితిలో లేడు తేజ. అతని గుండె కేనరిబర్డ్ గుండెలాగా నిముషానికి వెయ్యి సార్లు కొట్టుకుంటున్నది. క్యాంటీన్ వాడు ఇవ్వబో తున్న చిల్లర అందుకోకుండా, కూల్‌డ్రింక్ కోసం చేయిచాచిన ఇంకో ప్రేక్షకుడి చేతిలో తను సగం తాగిన సీసా హడావిడిలో పెట్టేసి బయటికి నడి చాడు.

అదే కంగారుతో శృతి చేయిపట్టుకుని రోడ్డు మీదకు తీసుకువెళ్ళాడు. ''అదేమిటి ఇలా బయ టికి తీసుకువెడుతున్నావేమిటి?'' శృతి ఆశ్చ ర్యంగా అడిగింది.

ఏం చెప్పాలో అతనికి తోచలేదు. తన చేతిలో ఉన్న ఆమె చేతిని ఆకర్షణీయంగా గోళ్ళరంగుతో వున్న వేళ్ళని చూడగానే అతనికి స్ఫురించింది-

మధ్యవేలు గోరు వేగంగానూ బొటన వేలు గోరు మెల్లగానూ పెరుగుతాయి. గోళ్ళను కత్తిరించే టప్పుడు రంగు వేసుకునేటప్పుడు ఈ విషయం గుర్తుంచుకో!'' గట్టిగా ఊపిరి పీల్చి వదిలాడు.

''అవునూ ఇంతకీ ప్రపంచంలో కెల్లా పొట్టి రోప్ ఏమిటి?''

''యూరోప్!'' కిలకిలా నవ్వింది శృతి

''సరేగాని లోపలికి వెడదామా?''

హాలులో లైట్లు ఆర్పాకగాని అడుగు పెట్టకూడ దని తేజ నిర్ణయించుకున్నాడు. ''అప్పుడేనా? ఇంకో పదినిముషాల తర్వాత''

''పదినిముషాలా? అలా ఎందుకు?''

''ఎందుకంటే...'' తడబడ్డాడు తేజ.

''...ఎందుకంటే... నేలమీద తాబేలు చాలా మెల్లగా నడుస్తుంది కదా, కాని నాలుగు కాళ్ళ జంతువులలో అత్యంత వేగంగా నీటిలో ప్రయాణం చేయగలిగే ప్రాణి తాబేలు కాబట్టి!''

తన ప్రశ్నకు అది ఏవిధంగానయినా సమా ధానం కాకపోయినా అంత మంచి విషయం తెలిసి నందుకు సంతృప్తిపడింది శృతి. పది నిముషాలు అలాగే కబుర్లు చెప్పి గడిపాడు తేజ.

అతను ఆశించినట్లుగానే సినిమా మొదలయ్యే ముందు చిరు చీకటిలో హాలులోకి అడుగుపె ట్టారు శృతి, తేజ.

అదృష్టవశాత్తు 'మేనకోడలు'కి అటుపక్కన పద్మిని కూర్చుని వుంది. ఇటుపక్కగా తేజ కూర్చున్నాడు. పద్మిని పక్కన తనూగాని, శృతిగాని కూర్చోవలసిన అవసరం రానందుకు ఆనందిం చాడు.


మాయమయిన మాయలాడి అన్న పేరుగల ఆ సస్పెన్స్ సినిమా ఉత్కంఠతో సాగుతున్నది. ఆ సినిమాని పద్మిని 'మేకో' అదివరకే చూసింది కదా. అరగంట తర్వాత ''ఇప్పుడు ఈ ముసలా యన్ని చంపుతారు కదా అత్తా?'' అంటూ పెద్ద గొంతుతో పద్మినిని అడిగింది. లీనమై చూస్తున్న శృతి, అంపశయ్య మీద కూర్చున్నట్లు ఇబ్బంది అనుభవిస్తున్న తేజ ఉలిక్కిపడ్డారు.

ఇంకో అరగంట తర్వాత ''ఈ అమ్మాయిని గుండువాడు ఎత్తుకు పోతాడు'', అంటూ ప్రకటిం చింది పద్మిని 'మేకో'.

సస్పెన్స్‌ని అలా పలచన చేస్తున్నం దుకు శృతి గాఢంగా నిట్టూర్చింది. తేజకి పాత సందేహం మళ్ళీ జనిం చింది. ''అవునూ! ఒక డౌటు. మనిషి కాకుండా ఇంకా ఏం జంతువయినా నిట్టూర్చగలదా?'' అడిగాడు.

''ఖడ్గమృగం, ఒంటె, సింహం మరియు గాడిద విడివిడిగాగాని లేదా కలిసి గాని నిట్టూర్చినా నాకు అభ్యం తరం లేదు. ఈ అమ్మాయి నోరు విప్ప కుండా వుంటే అదే పదివేలు!''

పద్మిని 'మేకో' వైపు బాగా ఒరిగి



అన్నాడు తేజ ''సినిమా మధ్యలో అలా అరవకూడదు!'' అని.

మేకో కొంత అమాయకంగా కొంత గడుసుగా అంది ''మరి ఎలా అరవాలి అంకుల్?''

అప్పుడు వినపడ్డ నవ్వుల సినిమాలో సన్నివేశం చూసో లేదా ఆ అమ్మాయి సమాధానం వినో తేజకి అర్థం కాలేదు.

నిముషం తర్వాత ''అంతే అంకుల్! ఈ అబ్బాయి మొహం మీద చివరలో మాస్క్ తీసేస్తే విలన్ అయిపోతాడు కదా!'' అంది పద్మిని 'మేకో' మెల్లిగానే.

ఒక్క వాక్యంతో సినిమాలోని సస్పెన్స్‌ని అతి దారుణంగా విడమర్చి బహిరంగం చేసినందుకు తేజకి కోపం వచ్చింది. అయితే ఈలోగా శ్రుతి అతన్ని మధ్యవేలిగోరు బొటనవేలి గోరు సాయంతో గిచ్చింది.

శ్రుతి వంకకి ఒరిగాడు తేజ.

''ఏమిటి? పక్కవాళ్ళతో మాట్లాడుతున్నావు?'' అడిగింది విసుగ్గా.

''ఏమీ లేదు! ఈ సార్వభౌమా రావు మొహం నుండి... ఆపే నేను చెప్పను... సస్పెన్స్ నీక్కూడ తెలిసిపోతుంది!''

''అంటే? ఇతనే హంతకుడని ముందుగా చెప్పేస్తున్నావా?'' శ్రుతి అడిగింది.

తేజ గుండె నీరయిపోయింది. ఈ సినిమా చివర్లో తెలియాల్సిన విషయం ఇంత ముందుగా చెప్పేసినందుకు తనని శ్రుతి ఎన్నటికీ క్షమించదు అనుకున్నాడు. అతనికి తెలియదు శ్రుతి సినిమాని చివరి వరకూ చూడదని ''లేదు లేదు! నేనేమీ చెప్పలేదు!'' అన్నాడు.

పద్మినికి అర్థమయింది. తన 'మేకో' వల్ల శ్రుతి తేజ ఘర్షణ పడుతున్నారని. అందుకని నిశ్శబ్దంగా మేనకోడలిని తన సీట్లోకి రమ్మని తను మేకో సీట్లోకి అంటే తేజ పక్క సీటుకి మారింది.

మేకో భుజం మీద చేయివేసి మాట్లాడకు అన్నట్లు నొక్కింది. అయితే మేకోకి ఆ సందేశం సరిగా అర్థం కాలేదు. కామెంటరీ మొదలు పెట్టింది ''జాగ్రత్త అత్తా! ఇప్పుడే భయం వేస్తుంది!'' అని.

ఇక ఉట్టిమాటలతో పనులు జరగవన్న నిశ్చయానికొచ్చాడు తేజ. అతను శ్రుతి వంక వాలి ఉన్నప్పుడు సీట్ల మార్పిడి జరిగిందన్న విషయం అతనికి తెలియదు. తెరమీద ఎంత భయం కలిగించే సన్నివేశం ఏమిట్రో అని అటే చూస్తూ ఇటు పక్క సీటు వంక వాలి ఒక చేయి తల వెనకనుంచి పోనిచ్చి ఇంకో చేత్తో నోరు మూశాడు. పద్మిని మేనకోడలు రన్నింగ్ కామెంటరీ ఆపాలన్న అభిప్రాయంతో పాపం పద్మినిని దగ్గరగా లాక్కున్నాడు.

అదే సమయంలో మేకోని మాట్లాడవద్దు అన్నట్లు పద్మిని గిల్లింది.

''ఎందుకు గిల్లావు అత్తా?'' అని గట్టిగా అంది.

తను నోరు మూసినా మాటలు ఎలా వస్తున్నాయా అని తేజ అటు చూశాడు. అప్పుడే విశ్రాంతి కార్డు పడి లైట్లు వెలగటంతో శ్రుతి కూడా అటు చూసింది.

తేజ భుజం మీద తలవాల్చిన పద్మిని, ఆమెతో రహస్యం చెబుతున్నట్లు దగ్గరగా లాక్కున్న తేజ కనబడగానే భయపడ్డ కుందేలులాగా ఒక్క ఉదుటున లేచింది శ్రుతి. తేజ స్థాణువు అయిపోయాడు. అతని కండరాలేవీ అతని ఆధీనంలో లేకపోయాయి. దాంతో తేజ పద్మిని ఇంకొద్ది సేపు సన్నిహితంగానే వున్నారు.

## నగ్మా టెలీ సీరియల్స్

**అవకాశాలు ఎలాగూ రావడం లేదు, వచ్చినా స్పెషల్ సాంగ్స్ చెయ్యమంటున్నారు. అది నాకిష్టం లేదు. అందుకే హాయిగా టీవీ సీరియల్స్ తీసుకుందామని డిసైడ్ అయిపోయాను. త్వరలో మీకు మంచి టీవీ సీరియల్స్ అందిస్తాను. కానీ వాటిలో నేను నటించను సుమా! అంది నగ్మా.**

**వెల్కం నగ్మా! కానీ, కనీసం నువ్వయినా వీరనుత్తి జీడిపాకం సీరియల్స్‌ని బ్రేక్ చేస్తూ, ఏదైనా కామెడీ సీరియల్‌తో రామ్మా!**

''హు! హు!'' అని ఒంటె, ఖడ్గమృగం, సింహం కలిసి హుంకరించినట్లు తన కోపాన్ని ప్రదర్శించింది శ్రుతి.

పద్మిని ముందుగా తేరుకుంది. తేజ పరిష్వంగం నుండి విడిపించుకుని శ్రుతివంక నవ్వుతూ చూస్తూ, ''హలో!'' అంది.

తేజ బుర్ర అప్పుడు పనిచేయసాగింది. ''హలో పద్మినిగారూ! మీరూ సినిమాకి వచ్చారా? శ్రుతీ! చూశావా? గమ్మత్తేమిటంటే ఇది ఎలా జరిగిందో నాకూ సస్పెన్స్‌గా, కన్‌ఫ్యూజన్‌గా వుంది!''

శ్రుతి అతని మాటలు పట్టించుకోకుండా బయటకి నడిచింది. అతను వెనకాలే నడిచి ప్రాధేయపడుతూ ఎలాగయితేనేం ఆమెను కాంటీన్ ద్వార ఆపగలిగాడు తేజ.

''నిజంగా ఎలా జరిగిందో నాకు తెలియదు! ఒంకర టింకర వీపు ఉన్న ఒంటె వెన్నుముక స్ట్రెయిట్‌గా వుంటుందన్న విషయం ఎంత నమ్మలేని నిజమో నేనేపాపం ఎరుగను అనటం అంతకంటే నిజం! నువ్వు నమ్మాల్సినంత స్వచ్ఛమయిన నిజం!''

అతని మాటలలో ప్రతిఫలిస్తున్న నిజాయితీ శ్రుతిని ఆకట్టుకుంది ''ఇదంతా ఎలా జరిగిందో నీకు తెలియదా?''

''నిజంగా చెబుతున్నాను నా పక్కన పద్మిని కూర్చుని వుందని నాకు అస్సలు తెలియదు''

అంతవరకు నిజం చెప్పాక ఆమెని కన్విన్స్ చేయాలంటే సత్యం, అసత్యం అన్న పట్టింపు ఉండకూడదు అన్న నిర్ణయానికి వచ్చాడు.

''అసలు పద్మిని సినిమాకి వచ్చిందని నాకు తెలియదు. ఆఫీసులో తర్వాత ఇదుగో ఇప్పుడే ఇంటర్వెల్‌లో పద్మినిని చూశాను!''

శ్రుతి ఆలోచనలో పడింది... మెత్తబడింది.

''నా నిజాయితీని శంకించకు శ్రుతీ శంకించకు!'' ఇంప్రెసివ్‌గా చెప్పాడు తేజ.

తల వంచుకుని గోళ్ళరంగుని పరిశీలిస్తున్నట్లు ఉండిపోయింది శ్రుతి.

''నిజాయి... నా ఆర్... ప్రాణ... ...త్తుగా తేజ గొంతు ... పోయింది ... ఏమిటి ...



తల ఎత్తి చూసింది.

''అవును సార్ నిజాయితీ నా ఆరో(ప్రాణం!''

అంటున్నాడు క్యాంటీన్ అతను ( జతో ''ఇదు గోండి సార్ చిల్లర!''

నిజాయితీని స్వంతం చేసుకు ) శ్రుతిని ఒప్పించే యత్నంలో వున్న తేజకి నిజాయి )కి ఇంకో హక్కు దారు రావటం చిరాకు అనిపించి ది. దాంతో ఆ సాయంకాలం చేసిన పొరపాట్లు ( ్యాంటిలోకి తల మానికమయిన తప్పు చేశాడు.

''చిల్లర ఏమిటయ్యా? ఏం ల్లర?'' అడి గాడు.

''అదేసార్! ఇందాక మీరు, ( విడా... కాదు... ఈవిడకాదు, ఇంకో ఆవిడా... ఓ పాప కలిసి పెప్సీ తాగారు కదా? అప్పుడు యాభై ( టు ఇచ్చి చిల్లర తీసుకోకుండా హడావిడిగా వెళ్ళిపో యారు. మర్చి పోయారా? చిల్లర తీసుకోండి. ( జాయితీ నా ఆరో(ప్రాణం!''

తేజ- శ్రుతి మొహంలోకి చూ లేకపోయాడు.

''బుద్ధి వచ్చింది తేజా! బాగా బుద్ధి వచ్చింది. వెల్ తేజా! ఒంటె నీళ్లలోకి వెడితే మునిగిపోతుంది- ఈతరాని జంతువు అది ఒక్కటే ( ట్టి. నువ్వు నాతో అబద్ధాలు చెబుతున్నావని ( నిగిపోయింది, సారీ... తేలిపోయింది! బై!'' శ్రుతి వెళ్ళిపోయింది.

తేజ అ(ప్రతిభుడై నిలబడిపోయా ాడు.

తనకు ఆరో(ప్రాణమైన నిజాయితీని ఎవరూ గుర్తించనందుకు నిరాశతో క్యాంటీ ( అతను కూడా నిలబడిపోయాడు.

★★★

తెలియకుండానే తనకితానే సృ ంచుకున్న గజిబిజి గందరగోళ విపత్కర విపరీత పరిస్థితుల నుండి ఎలా బయటపడాలో తేజకి అర్థం ాలేదు. శ్రుతి అతని మొదటి మాట కూడా విని ంచుకోవటం లేదు. బట్టతలకి ఏసీ(ఫెంచ్ రాసిన భృంగామ్ల తైలం రాసినా తేడా వుండదు అన్నంత వైరాగ్యం కలిగింది అతనికి. ఆ వైరాగ్యం అతనికి ఓ ప కాన్ని సూచిం చింది.

లంచ్‌టైంలో క్యాంటీన్‌లో పద్మినితో ''మీకు పద్మిని అన్న పేరు కంటే పద్మాక్షి అన్న పేరు బాగుండేది ఎం ో బాగా నప్పేది!'' అన్నాడు.

అప్పుడు పద్మిని పక్కన వున్న స్నేహి తురాలి ద్వారా శ్రుతికి ఆ విషయం తెలి సింది. ఒళ్ళు మండిపోయింది ఆమె ి.

మధ్యాహ్నం లేడీస్ రూంలోకి డు గుపెట్టి ఆగిపోయింది శ్రుతి.

అప్పుడే కొనుక్కుని తీసుకువ న కాటుకతో కళ్ళను పద్మాల్లాగా దిద్దు ం టున్నది పద్మిని. శ్రుతి కోపం తారా ా యికి చేరింది. తేజని నాలుగు దులి

శాశ్వతంగా గుడ్‌బై చెప్పాలని అనుకుంది. వెంటనే అతని దగ్గరకు వెళ్ళి ''నీతో మాట్లాడాలి బయ టకు రా!'' అంది.

తేజ (ప్రయత్నం సగం ఫలించింది. ఆమెను రెచ్చ గొట్టి తనతో మాట్లాడేలాగా చేయటంలో సఫలీకృ తుడయ్యాడు. అది మాట్లాడటమో, పోట్లాడ టమో ... తాడో పేడో తేల్చుకోవటమో, ఏదన్నా కానివ్వ. దాన్ని తనకు అనువుగా మలచుకోవ టంలో తన (ప్రజ్ఞ వుంది.


క్యాంటీన్‌లో కూర్చున్న వెంటనే సూటిగా అడి గింది శ్రుతి-

''ఆ పద్మాక్షి అంటే అంత ఇష్టం వుంటే నాతో నువ్వుగా ఎందుకు తిరిగావు?'' అసూయ, ఉక్రోషం, ఆవేశం పోటీపడ్డాయి ఆమె మాటలలో.

చిన్నగా నవ్వాడు తేజ, ''నీకు అపార్థం తగిలితే నీ పేరుకి అర్థం అపశ్రుతి అవుతుంది, మన (ప్రేమలో అపశ్రుతి పలుకుతుంది. నాకు పద్మిని అంటే ఇష్టం ఏమిటి నాన్సెన్స్!''

''నువ్వు లంచ్‌టైంలో పద్మినికి కాంప్లిమెంట్ ఇచ్చావట కదా! తను ఇప్పుడు బాపు సినిమాలో హీరోయిన్‌లాగా (ప్రవర్తిస్తున్నది. మొహంలో కళ్ళు మాత్రమే కనబడేటట్లు ఫైలు అడ్డం పెట్టుకుని అందరితో మాట్లాడుతున్నది!''

''నేను వ్యంగ్యంగా అన్నది తనకి మీకు అందరికీ కాంప్లిమెంట్‌గా తోచిందా?'' నాటకీయంగా నిట్టూ ర్చాడు. అతనికి సరిగా తెలియదుగాని నిట్టూర్పు లని అపార్థాలని బహుశా దేవుడు మానవులకి మాత్రమే పరిమితం చేసి వుంటాడని అనిపించసా గింది. ''అసలు కథ విను. ఇది మన కథలో మిని కథ. ఈ వాక్యంలో మిని అంటే అర్థం ఏమిటి చిన్నగా వుండేది అని కదా! మినిమమ్‌కి వ్యతిరేక పదం మ్యాగ్జిమమ్ అనికదా అలాగే మినికి వ్యతిరేక పదం మనాక్షి. అవునా! ఇకపోతే (ప్రపంచంలో ఇన్ని వేల భాషలున్నాయి. ఏ మంగోలియా భాషలోనో, రువాండా భాషలోనో పద్ అనే పదానికి శరీరం అన్న అర్థం వుండి వుంటుంది. అందుకనే బొద్దుగా




లావుగా వుండే పద్మినికి అంటే పద్ ... మాక్షి అంటే పద్మాక్షి అన్న పేరు బాగా నప్పు ... అన్నాను. ఇందులో తప్పేమిటి?''

''నిజంగా?'' విస్ఫారిత నే(త్రాలతో చూస్తూ వుండిపోయింది శ్రుతి.

''నిజం! మన జీవితకాలంలో ఇరవై ఐదు కోట్ల సార్లు రెప్పలు ఆర్పుతాంట! నువ్వు ఇంతగా ఆశ్చర్య పోతుంటే ఆ స్కోర్ చేయలేవు!'' విజయవంతంగా నవ్వాడు తేజ. అదే పరవడిలో టూకీగా క్రితం రోజు జరిగిన కథ చెప్పాడు.

''కళ్ళు తెరిచి తుమ్మటం ఎంత అసాధ్యమో నిన్ను తప్ప అన్యులని (ప్రేమించటం అంతకంటే అసాధ్యం నాకు!''

(క్రమంగా తన పొజిషన్ వీక్ అవుతున్నదని (గ్రహించింది శ్రుతి. అందుకనే అంది ''ఈ కథలో నీతి ఏమిటి? నువ్వు అసలు పద్మినితో మాట్లాడ రాదు అన్నది!''

''ఎంత మాత్రమూ కాదు!'' ధీమాగా అన్నాడు తేజ. ''నువ్వు చీటికి మాటికి నన్ను అపార్థం చేసుకోకూడదు అన్నది నీతి''

భూకంపాలు వచ్చేందుకు కొన్ని గంటలముందే, కొన్నిరకాల చేపలు అలజడి చెందుతాయట. అలాగే శ్రుతి కళ్ళు చిత్రంగా కదిలాయి. ''అపార్థం చేసుకో కూడదు అంటే... నీ షర్టుకి వెనకాల వున్న కాటుక మరకలు చూసి కూడా నేను ఏం మాట్లాడకూ డదా? అదేనా నీ ఉద్దేశం?''

తేజ గుండెలో (ప్రకంపనాలు మొదలయ్యాయి. ''కాటుక మరకలా? నిజంగా నాకేం తెలియదు!''

''ఇంకేం చెప్పకు తేజా! కళ్ళకి కట్టినట్లు కనబ డుతున్న ఈ మరకల గురించి నాకు మిని కథలు చెబుతావో పద్మినితో మాక్షి కథలు అల్లుతావో నీ యిష్టం! నేను వెడుతున్నాను... గుడ్ బై!''

బెంబేలు పడ్డాడు తేజ. ''శ్రుతి! ఆగు. విను.. పద్మినితో మినిమమ్ మాట్లాడతానని నీకు మ్యాగ్జి మమ్ గ్యారంటీ ఇస్తున్నాను!''

హృద్యంగా నవ్వి కూర్చుంది శ్రుతి. ''అదీ మంచి బాలుడి లక్షణం!'' అంటూ మళ్ళీ నిండుగా నవ్వింది.

ఏనుగు మెదడు బరువెంతో, ఆస్ట్రేలియా చుట్టుకొలత ఎంతో, అబ్దుల్ కలాం పూర్తి పేరేమిటో ఇత్యాదులన్నీ తెలిసిన తేజకి జన్మలో అర్థం కానిది ఒకటి వుంది. అది శ్రుతి మనసు. అంతే కాదు తెలియనిది ఇంకోటి వుంది. అది తన షర్టుకి ఏ విధమయిన మరకలు లేవని. ఆ విషయం తెలిసి వుంటే తేజ కూడా శ్రుతితో సమానంగా నిండుగా నవ్వగలిగేవాడే.

☆